



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 5 ఆగష్టు 2025    పేజీలు 8


# బిఆర్ఎస్‌కు గువ్వల గుడ్ బై

- వైరల్‌గా మారిన ఆడియో లీక్
- బహిరంగంగా పెదవి విప్పని గువ్వల
- మీడియా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గువ్వల
- స్పందించని పార్టీ ముఖ్యులు
- నిజమేనంటున్న కార్యకర్తలు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు బిజెపిలో చేరనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. గత రెండు రోజులుగా ఈ విషయం అంతర్గతంగా రగులుతున్నప్పటికీ సోమవారం సోషల్ మీడియాతో పాటు మీడియాలో వచ్చిన స్క్రోలింగ్లు వార్తలతో బహిర్గత చర్చకు దారితీసింది. అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు పలువురు గువ్వల పార్టీ వేయడం వాస్తవమేనని స్పష్టం చేస్తున్నారు. నాగర్‌కర్నూలు ఎంపీగా పోటీ చేసి ఓడిన గువ్వల బాలరాజు అచ్చంపేట ఎమ్మెల్యేగా వరుసగా రెండు పర్యాయాలు ఎన్నికయ్యారు. రాష్ట్రంలోనేగాక జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ గడ్డు కాలం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఈ మాజీ ఎమ్మెల్యే రాజీనామా వార్తలు పార్టీ వర్గాలతో పాటు అచ్చంపేట నియోజకవర్గంలో కలకలం రేపింది.

### ఆడియోలో వాస్తవం ఎంత?

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఓ కార్యకర్తతో మాట్లాడినట్టుగా ఆడియో వాట్సాప్ గ్రూపులలో వైరల్ కావడం సంచలనం రేపుతుంది. టిఆర్ఎస్కు రాజీనామా చేస్తున్నానన్న వార్తలు ఎంతవరకు వాస్తవం అని సదరు కార్యకర్త మాజీని అడగగా వాస్తవమేనంటూ అంగీకరించినట్లు ఆ ఆడియో లో ఉంది. టిఆర్ఎస్ పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుంటాను అంటున్న వార్తలతో పాటు విలీనం చేయనున్నట్లు తెలుస్తుందని ఈ పరిస్థితుల్లో పార్టీ విలీనం చేసిన తర్వాత బిజెపిలో చేరే కన్నా ముందుగానే చేరితే కొంత ప్రాధాన్యతనైన దక్కుతుందన్న భావన బాలరాజు వ్యక్తం చేస్తున్నట్లు ఆడియోలో ఉంది.


BHARAT RASHTRA SAMITHI

టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

### వివాస్పద వ్యక్తిగా...

గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గువ్వల బాలరాజ్ తో పాటు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి మరో ఇద్దరు ఎమ్మెల్యేలను ఓ ఫామ్ హౌస్‌లో బిజెపి కొనుగోలుకు డబ్బులు ఇరవేసి ప్రయత్నించింది అన్నకేసుతో గువ్వల బాలరాజు వివాస్పద వ్యక్తిగా మారాడు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మాజీ మంత్రి సీనియర్ రాజకీయవేత్త పోతుగంటి రాములుతో ఆయనకు వివాదం ఏర్పడింది. పోతుగంటి రాములు టిఆర్ఎస్లో చేరడంతో గువ్వల రాములు ఒకే గూటికి చేరిన తర్వాత ఎన్నో వివాదాలు నెలకొన్నాయి ముఖ్యంగా మాజీ మంత్రిరాములు కుమారుడు పోతుగంటి భరత్ నియోజకవర్గంలో చేపట్టే కార్యక్రమాలకు తీవ్రస్థాయిలో బాలరాజు అడ్డు చెప్పారు అదేకాక నాగర్ కర్నూల్ జడ్పీ చైర్మన్ పదవి భరత్ కు రాకుండా గువ్వల బాలరాజు అడ్డుకున్నాడు అన్న వివాదం కూడా పెద్ద ఎత్తున చెలరేగింది. ఈ క్రమంలో రాములు ఆయన కుమారుడు భరత బీజేపీలో చేరి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి భరత్ అభ్యర్థిగా పోటీ చేశారు.

మిగతా 2లో

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** మహిళలు వ్యాపార రంగంలో రాణించి పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. వీహబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహి ళలు, మహిళా పారిశ్రామిక వేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాంపై జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్దగల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగాహాజరై మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ ఎంఎస్ఎంఈలకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంద. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుంది అని వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, మరియు హస్తకళలు వంటి రంగాల్లోని

మిగతా 2లో

# 11న 15వ రౌండ్ జాతీయ నులి పురుగుల నివారణ దినం

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** పిల్లలలో నులిపురుగుల నివారణ కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఈనెల 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలోజిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ నూచిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించి 1 నుండి 19 సంవత్సరాలు వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన మాఫ్ అప్ రౌండ్ నిర్వహిచాలని, ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో, అదే విధంగా బడి బయట పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ వేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.కె. కృష్ణ మాట్లాడుతూ. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు 2,54,000 మంది ఉన్నారని, వారికి మాత్రలు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేశామని వివరించారు. ఈ మాత్రను ఆహారం తీసుకున్న తర్వాతనే నమిలి మ్రింగించాలని, 1-2 సం.లలోపు పిల్లలకు 1/2 మాత్ర పొడి చేసి ఇవ్వాలని, 2 సం.లు పైబడిన వారికి ఒక మాత్ర నమిలి మ్రింగేటట్లు చూడాలని కోరారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకనోడల్ టీచర్‌ను నియమించాలని, మదరసాలు,అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అందరికి మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి,జిల్లా

మిగతా 2లో

# మదనాపురం తాహసిల్దార్ కార్యాలయంపై... ఏసీబీ నజర్...!

- రైతుల పాలిట రాబందుల్లా మారిన రెవిన్యూ కార్యాలయ సిబ్బంది
- అధికారులు. సిబ్బందికి కాసులు కురిపిస్తున్న భూభారతి దరఖాస్తులు
- జంకు, బొంకు లేకుండా డబ్బులు డిమాండ్
- డబ్బులు ఎందుకు ఇవ్వాలి అని ప్రశ్నిస్తే మాకు ఖర్చులు ఉంటాయి అంటూ బదులు
- లంచం ఇస్తే ఒకరోజులో పని.. లేదంటే రోజులు గడవాలి.. కాళ్లు అరగాలి...!
- అక్రమ వసూళ్లపై ఫిర్యాదు చేసిన తగ్గేదే లేదు అంటున్న సిబ్బంది
- ఆఫీసులో డబ్బులు వసూలు చేయకుండా దానధర్మాలు చేయడానికి ఉన్నారా అంటూ సిబ్బందిపై అధికారి వేధింపులు..?








**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా మదనాపురం తాసిల్దార్ కార్యాలయం పై ఏసిబి దృష్టి సారించింది..? ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలపై వరుసగా ఏసిబి దాడులు జరుపుతూ అధికారులపై కేసులు నమోదు చేస్తూ జైలు పాలు చేస్తున్న జంకు బొంకు లేకుండా తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ను రద్దుచేసి రైతులకు మేలు చేసేందుకు తక్షణమే రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పథకాన్ని ప్రారంభించింది. గ్రామాల వారీగా ఉన్న భూ సమస్యల పరిష్కారం పై రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల నుండి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించిన అధికారులు భూభారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు ఒక నిర్ణీత సమయం ప్రభుత్వం కేటాయించింది.. ఇక్కడే అసలు కదా మొదలైంది భూభారతిలో దరఖాస్తులు చేసుకున్న రైతులు వాటి పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే రైతులను కార్యాలయ సిబ్బంది వేలకు వేల రూపాయల డబ్బులను డిమాండ్ చేస్తున్నారు.

మిగతా 2లో

## బిఆర్ఎస్‌కు గువ్వల గుడ్ బై

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం తిరిగి ఒకే పార్టీలో చేరుతుండటం వల్ల ఎంతవరకు ఇరువురు మధ్య పొసుగు తుంది అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

**కార్యకర్తలతో సంప్రదింపులు**

బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరేందుకు సిద్ధమైన గువ్వల బాలరాజు తన అనుచరులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే చాలామంది పార్టీ మారేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదన్న ప్రచారం కూడా సాగుతుంది. గువ్వల బాలరాజు పార్టీని వీడనున్నట్లు ముందుగానే పసిగట్టిన కొందరు క్రమంగా కాంగ్రెస్కు దగ్గరవుతున్నట్లు కూడా తెలిసింది.

- ఇప్పటికే తాను రాజీనామా చేసినట్లు గువ్వల ఆడియోలు చెబుతుండగా ఆ విషయం అధికారికంగా ఇటు బాలరాజు నుండి కానీ అటు పార్టీ వర్గాల నుండి కానీ క్లారిటీ లేకపోవడం గమనారహం

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్, డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ తెలిపారు. ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి మహిళల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీ.ఆర్.డీ.ఓ మొగులప్ప, వీహబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీఊహ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్ పాల్గొన్నారు.

## 11న 15వ రౌండ్ జాతీయ నులి పురుగుల నివారణ దినం

(మొదటిపేజీ తరువాయి)

ఇంటర్మీడియట్ విద్య అధికారిణి ని కోరారు. అన్ని అంగన్ వాడి కేంద్రాలలో ఒడి బయిట్ల పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్ర ఇచ్చే విధంగా చూడాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా పద్మజ మాట్లాడుతూ ఆహారం తీసుకున్న తర్వాత ఈ మాత్ర ఇవ్వాలని, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఇవ్వరాదని, ఈ నెల 11న మాత్రలు ఇవ్వని,తప్పిన వారికి ఈ నెల 18 న మాప్ అప్ తేదిన ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో ప్రార్ధనా సమయాలలో విద్యార్థినీ,విద్యార్థులకు చేతులు శుభ్రత గురించి వివరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.విద్య, డా. ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణి జరీనా బేగం, హెల్త్ ఎడ్యూకేటర్ రాజ గోపాల చారి, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సుభాష్ చంద్ర, చక్రపాణి, రమేష్, సీతారాం గౌడ్, అవినాష్, రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ నజర్..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి పనికి కొంత డబ్బును లెక్కగట్టి మరి వసూలు చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా భూ సమస్యలతో సతమతమవుతున్న రైతులు దిక్కుతోచని స్థితిలో అడిగినంత అధికారులకు చెల్లించుకునే పరిస్థితి తప్పడం లేదు.. రైతుల పాలిట రాబందుల్లా మారి వారి రక్తం తాగుతూ లంచాలు వసూలు చేస్తున్న అధికారులపై ఇటీవల బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు మహేందర్ నాయుడు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశాడు అయినా అక్రమ వసూళ్లను ఆపేదే లేదు అంటూ సిబ్బంది సవాలు విసురుతున్నారు.. ఆర్ఓఆర్. కాస్ర పహాని. ప్రొసీడింగ్స్. కొత్త భూమి పాసుబుక్కులు. మ్యుటేషన్. భూమి క్రయ విక్రయాలు. నూతన రేషన్ కార్డుల జారీ మరియు కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు. యాడ్ చేయడం వంటి పనులకు ఒక రేటును నిర్ణయించిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది అంతే మొత్తంలో చెల్లించుకోవాలనీ రైతులకు తెగేసి చెబుతున్నారు. ఊరికే చేసే పనులకు డబ్బులు ఎందుకు ఇవ్వాలి అని రైతులు ప్రశ్నిస్తే తమ ఖర్చులు తమకు ఉంటాయి అంటూ బహాటంగా ఎదురు సమాధానం చెప్పడం విశేషం.. సిబ్బంది అడిగినంత డబ్బు లు ఇచ్చుకోకపోతే నిబంధనల పేరుతో రోజులు గడుపుతున్నారు ప్రతిరోజు పనులు వదులుకొనీ కార్యాలయం చుట్టూ తిరిగే బదులు అధికారులను బతిమిలాడుకుని అడిగినంత ఇచ్చుకుని పని చేయించుకోవాల్సిన పరిస్థితి రైతులకు మండల కార్యాలయానికి వచ్చే ప్రజలకు తప్పడం లేదు కార్యాలయంలో పనిచేసే కొందరు సిబ్బంది మాట్లాడుతూ తమ అధికారి తను చెప్పిన పనులు మాత్రమే తాము చేస్తున్నామని ఇందులో మాత్రమే.. ఎవరికైనా ఊరికే పనిచేసి పంపిస్తే సాయంత్రానికి తమను చాంబర్ కు పిలిపించుకొని మీరు ప్రజలకు దానధర్మాలు చేయడానికి ఉన్నారా అంటూ తమను వేధిస్తున్నాడనితమ గోడును వెల్లబోసుకుంటున్నారు సాయంత్రానికల్లా లెక్క కట్టి మరి పద్దు ఆ పెద్దమనిషికి అప్పజెపాల్సిన పరిస్థితి ఉందని వారు చెబుతున్నారు.. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి. రైతులు ప్రజలు తాసిల్దార్ కార్యాలయ సిబ్బందిపై వస్తున్న ఆరోపణలపై సుమోటోగా ఫిర్యాదును స్వీకరించి విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు..

***రాతపూర్వకంగా ఫిర్యాదు చేయండి చర్యలు తీసుకుంటాం...***

మదనాపురం తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది లంచాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై తాసిల్దార్ జెకె మోహన్ మాట్లాడుతూ ఏ ఫైల్ తన టేబుల్ మీదకు వచ్చిన వెంటనే తాను సంతకాలు పెడుతున్న ...డబ్బులు ఎవరిని డిమాండ్ చేయడం లేదు... రాతపూర్వకంగా ఎవరైనా కంప్లైంట్ చేస్తే తప్పకుండా సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం ..పహాని నకలు కోసం వచ్చే వారికి పది నిమిషాల్లో ఇస్తున్నామని తాసిల్దార్ జెకె మోహన్ తెలిపారు.

***– తాహసిల్దార్ జె కే మోహన్***

# ఉద్యాన పంటల పెంపకం తోనే పర్యావరణం మార్పులను తట్టుకోగలం

## - తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్లర్ డాక్టర్ దండా రాజిరెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వేగంగా దూసుకొస్తున్న పర్యావరణ మార్పులు నేపథ్యంలో ఉద్యాన పంటలను విరివిగా పెంచాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. పర్యావరణ మార్పులు, పంటలు సంబంధిత అంశాలపై లోతైన పరిశోధన చేసినందుకుగాను ప్రత్యేక పరిశోధన స్థానం ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిపారు. తక్కువ నీటితో బాగా దిగుబడినిచ్చే ఉద్యాన పంటలపై దృష్టి సారించాలన్నారు. వనపర్తి జిల్లా మోజెర్లలోని ఉద్యాన కళాశాలలో పర్యటించిన అనంతరం, అనుబంధంగా ఉన్న మదనాపురంలోని విద్యార్థుల ఉద్యాన బోధన క్షేత్రాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పండ్ల తోట్ల సాగు తో పాటు అంతర పంటలు కచ్చితంగా సాగుచేయాలని, అలాగే ఇంకుడు గుంతలను కచ్చితంగా ఏర్పాటు చేసుకుంటే వర్షాభావ పరిస్థితుల్లో తోటలకు నీటిని అందించవచ్చని పేర్కొన్నారు. మెట్ట ఉద్యాన పంటలైన ఉసిరి, చింత, జామున్, సపోటా, వాక్కాయ, కుంకుడు, దానిమ్మ, సీతాఫలం, మునగ వాటిపై దృష్టి సారించాలని అన్నారు. తక్కువ కాలంలో కోతకొచ్చే కూరగాయలు, ఆకుకూరలు, ఏక వార్షిక రకాలు, ప్రాంతానికి అనువైన ఔషధ మొక్కలను సైతం సాగు చేసుకోవచ్చని తెలిపారు. సకాలంలో కత్తిరింపులు చేయడం, నీటి సంరక్షణ పద్ధతులు చేపట్టడం ముఖ్యమని తెలిపారు. అందుబాటులో స్థానికంగా లభించే వనరులతో మల్చింగ్ ఏర్పాటు చేస్తే తక్కువ నీటితోనే తోటలు ఎండిపోకుండా చూసుకోవచ్చని వైస్ చాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ.భగవాన్, డీన్ డాక్టర్ చీనా, కన్సల్టెంట్ డాక్టర్ కే. వీరాంజనేయులు, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ప్రొఫెసర్లు డాక్టర్ షహనాజ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శంకర్ స్వామి, డాక్టర్ గౌతమి, డాక్టర్ విద్య, భాస్కర్, నవ్య శ్వేత, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలి : జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని చింతల్ పేట్ నందు గల షెడ్యూల్డ కులాల ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం వసతి గృహాన్ని, సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్, వంట గదిని, నిల్వ ఉంచిన సన్న బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ బోర్డు ప్రకారం ఉందా అనే విషయాన్ని గమనించడంతో పాటు,ఆహార పదార్థాలు శుభ్రంగా నిల్వ ఉంచడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. విద్యార్థుల భోజనం కామన్ డైట్ ప్లాన్ మెనూ ప్రకారం ఉండాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ జరగాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. మీరు చాలా దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి చదువుతున్నారని, మీ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వము అన్నివిధాలుగా వసతి, విద్య, ఆహారం, తదితర సౌకర్యాలను కల్పిస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సరైన విధంగా వినియోగించుకొని కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. స్వయంగా విద్యార్థుల హాజరును పరిశీలించి,విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా చూడాలని స్పష్టంగా సూచించారు. సక్రమంగా హాజరు కాని వారినీ తొలగించి వారి స్థానంలో కొత్త వారిని చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమలో జిల్లా షెడ్యూల్డ కులాల అభివృద్ధి అధికారి నిశిత, వార్డెన్లు శ్రీను,మధు,రామకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ మేజర్ న్యూస్** ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే గురుక జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి రేణుక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు. ఆయనకు శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దేవాలయా విగ్రహ ప్రతిష్టలు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు. టిఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు. యాదగిరి. యువ నాయకులు. ఆనంద్ గణేష్. అల్లాజీ. శ్రీను. అశోక్. భాస్కర్. మల్లయ్య. జంగయ్య. లక్ష్మయ్య వెంకటయ్య. కృష్ణయ్య. గణేష్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యూనివర్సిటీతో పియు ఒప్పందం

## - ఎంఓయూ చేసుకొని, ఒప్పంద పత్రాలు మార్చుకున్న అధికారులు




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం తో అమెరికా లోని గ్లోబల్ సెంటర్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ ది హెూల్ చైల్డ్, నాట్రే డామ్ యూనివర్సిటీ వారితో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ సమక్షంలో రిజిస్టార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు గ్లోబల్ సెంటర్ ప్రతినిధి రుబీనా ఫిలిప్ లు సోమవారం ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ ఒప్పంద అవగాహన పత్రం ద్వారా పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలోని బీఈడీ అధ్యాపకులకు సామాజిక మరియు భావోద్వేగ అభ్యసనపై విద్యార్థులకు ఏ విధంగా బోధించాలి అనే నైపుణ్యాల పై ఏడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకలకు ఉపకులపతి జిఎన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ,రెండు విశ్వవిద్యాలయాల ఒప్పందం ద్వారా విద్యా కళాశాలు లాభపడాలని, నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా రంగంలో, సమగ్ర పిల్లల అభివృద్ధి కేవలం విద్యా ఫలితాలపై మాత్రమే కాకుండా, భావోద్వేగ, మానసిక శ్రేయస్సు సానుభూతి పై దృష్టి పెట్టడం అవసరం ఉన్నదని, విద్యావేత్తలు ఉపాధ్యాయులుగా రాబోయే తరాలలో సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులను తయారు చేసే బాధ్యతను కలిగి ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలోని విద్యార్థుల పై లోతుగా అధ్యయనం చేసి వారు స్వీయ అవగాహన చేసుకునే విధం గా నేర్పించడం జరిగిందని,ప్రపంచంలోని ఉన్నత స్థాయి విద్యాసంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా పరిశోధనలకు నూతన ఆవిష్కరణలు రూపొం దించడానికి దోహదపడతాయని అన్నారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ,ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో బీఈడీ అధ్యాపకుల నిబద్ధత మరియు అంకిత భావం ద్వారా విద్యా నైపుణ్యం తరగతి గదిలో విద్యార్థులను సామాజికంగా తీర్చి దిద్దడానికి దోహదపడుతుంది, పాలమూరు విశ్వవిద్యాలయానికి ,గ్లోబల్ సెంటర్ తో ఒప్పందం కుదుర్చడానికి విద్యా విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్పర్సన్ డాక్టర్ సునీత కృషి మరువలేనిదని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి ,అధ్యాపకులు డాక్టర్ బషీర్,డాక్టర్ జయ నాయక్ ,డాక్టర్ విజయలక్ష్మి వివిధ కాలేజ్ ల బీఈడీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పొలం ఆక్రమించిన వారిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పొలం ఆక్రమించిన వారిపై కేసులు నమోదైన సంఘటన మండల పరిధిలోని చౌదూరులో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం చౌదూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 340.అ,341.ఈ,సుంకరి విద్యావతి యొక్క 8ఎకరాల పొలంను గత జూన్11న రంగారెడ్డి జిల్లా,గండిపేట్ మండలం,కోకాపేట్ కు చెందిన దాసరి సుశీల కొనుగోలు చేసి పొలం చుట్టూ ఫెన్సింగ్ చేశారు.కాగా ఈనెల 3వ,తేదీన బిజ్జలచంద్రయ్య,బిజ్జల శ్రీను,బామిని శ్రీను,బామిని రాజు,బిజ్జల మధు,బిజ్జల కృష్ణయ్యలు పొలంలోకి అక్రమంగా చొరబడి ఫెన్సింగ్ తీగను దొంగిలించి రాతి కడ్డీలను పగలగొట్టి ఉలవ పంటనుసాగు చేశారని,తన పొలంలోకి అక్రమంగా వచ్చి పంటను సాగుచేసిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని దాసరి సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన మండల నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజక వర్గం పదర మండలం లోగల యువ నాయకుడు మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్ సీనియర్, నేత ఎర్ర నరసింహ లు తో పాటు పలువురు నేతలు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి రోజు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి , కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి

### - ఏఎంసీ వైఎస్ ఛైర్మన్ జవాజి శేఖర్ గౌడ్, జనంపల్లి శశికళ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషి చేస్తున్నట్లు ఏఎంసీ వైఎస్ ఛైర్మన్ జవాజి శేఖర్ గౌడ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి అన్నారు. సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోడ్డులో గల వాల్మీకి భవనం వద్ద ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నిధులతో బోరు డ్రిల్లింగ్ చేసినట్లు తెలిపారు. ఈ బోరులో పుష్కలంగా నీరు వచ్చాయని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషి చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వనపర్తి రమణ, నాయకులు గోవర్ధన్ రెడ్డి, వనపర్తి నరహరి, గోనెల రమేష్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్తారయ్య, నర్సింహ, ప్రశాంత్, జనార్ధన్, రాము, పంచాయతీ కార్యదర్శి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని సోమవారం ప్రజావాణిలో సిటిజన్ ఫోరం సభ్యులు వి.రాజశేఖర్ శర్మ,వెంకటయ్య లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్ నిధులు విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలుగుతున్నాయన్నారు, విద్యార్థుల చదువుల కోసం, సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి నెలకొందన్నారు, ప్రభుత్వం ఏర్పడి18 నెలలు గడిచినా విద్యార్థులకు ఇవ్వాల్సిన కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నదన్నారు, ఇప్పటికైనా స్పందించి వెంటనే ఫీజు బకాయిల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరికలు



**గండీడ్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరిన రంగా రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఎరుకలి రాములు, గోవింద్ పల్లి మాజీ ఉప సర్పంచ్ కురుమయ్యకు వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ గ్రామాలలో బిజెపి పటిష్టంగా తయారవుతుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల బిజెపి అధ్యక్షులు విజయకుమార్ రెడ్డిని అభినందించారు. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుండి మరిన్ని చేరికలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాసులు, పరిగి అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,సుధాకర్ చారి, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్,మైపాల్ గౌడ్, రాజు,శ్రీనివాస్ గౌడ్, మల్కయ్య,భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపిదే అధికారం

### - బిజెపి అచ్చంపేట మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో అచ్చంపేట మండలలోనీ రంగాపూర్ గ్రామంలో సోమవారం ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమాన్ని నిర్వహించారుఅచ్చంపేట మండలం అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి మాట్లాడు తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేస్తున్నారని ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ వివరించడం జరిగిందని అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం సుసంపన్న దేశంగా ఎదుగుతూ ప్రపంచంలోనే నాలుగవ ఆర్థికలి శక్తిగా ఎదగడం భారతీయుడుగా మనం గర్వపడాల్సిన విషయం.పేద ప్రజలకు ప్రతినెల ఉచిత బియ్యం, భూమి ఉన్న ప్రతి రైతుకు కిసాన్ సమ్మన్ నిధి నుంచి 2000 రూపాయలు ఇస్తున్నారని. అలాగే పేదవారికి మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, గ్రామాలలో వీధి దీపాలు, సిసి రోడ్లు, మరియు స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలకు, అలాగే రైతులకు వాటర్‌డ్రిప్ సిస్టంలి, అలాగే రైతన్నలకు సబ్సిడీ కింద ఎరువులు, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఈ దేశంలో ఉన్న పేదవారి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు సీతారాం నాయక్,కొంగర రమేష్, భరత్ నాయక్. శ్రీను నాయక్ టాక్యా, నిరంజన్ ,నిరంజన్ నాయక్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం...!

### - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామేరా కిరణ్ - విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర



**బాలానగర్, మేజర్ న్యూస్ :** విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో, వారికి మౌలికవసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుందని? పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ సంరక్షణ కోసం బాలానగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జీపు యాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ యాత్రకు ముఖ్య అతిథి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ పాల్గొని ఎస్ఎఫ్ఐ జండా ఊపి యాత్ర ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై 17 మండల కేంద్రాలలో 5 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు కనీసమైన మౌలిక వసతులు కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు. 2019 నుంచి 2025 వరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ 8250 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 60% గురుకులాను అద్దె భవనంలో నడుస్తున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం కేజీబీవీలు 15 ఉండగా అందులో 5000 మంది విద్యార్థులపైగా విద్యను అభ్యాసిస్తున్నారని తెలిపారు. కానీ ఎక్కడ చూసినా కేజీబీవీలో సీసీ కెమెరాలు లేని పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా ఎఎన్ఎంలు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలని ప్రధానమైన డిమాండ్ తో ఈ యొక్క జీపు యాత్ర ముందుకు సాగుతుందని తెలిపారు. యాత్రలో వచ్చిన సమస్యలపై పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, కార్యదర్శి భరత్, ఉపాధ్యక్షులు నందు, శ్రీనాథ్, మండల అధ్యక్షులు అశోక్, నాయకులు ఈశ్వర్, హమీద్, జ్ఞాపిక, నవ్య, హేమలత, బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం : బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వని నవీన్



**లింగాల మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అండగా నిలుస్తున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంబటిపల్లి గ్రామంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ పేదరిక నిర్మూలన కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీ అయినా బిజెపి తోనే దేశంలో సుపరిపాలన సాధ్యమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల ఉపాధ్యక్షుడు ఎన్ శేఖర్,బీజేపీ జిల్లా సభ్యులు సీనియర్ నాయకులు అడ్వకేట్ వెంకట్ శెట్టి , విష్ణు చారి, లింగాల మండల జనరల్ సెక్రెటరీ సేవ్య, సైదులు , మండల కార్యదర్శి సత్యనారాయణ , ఓబీసీ మోర్చా అధ్యక్షులు పీ.హేమంత్ , బూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు ఇంటింటికి ప్రచారం



**మరికల్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ పార్టీ పిలుపు మేరకు సోమవారం మరికల్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పోలేమోని రమేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తిరిగి వివరించి చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని నినాదంతో వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణలో మార్పు రాలే ప్రజల బతుకులు మారలేదన్నారు.తెలంగాణలో పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులు ఉద్యోగస్తులు ప్రజలు విసిగించింది కాంగ్రెస్ ని గెలిపిస్తే పెంక నుండి పొయ్యిలోకి పడ్డట్ల అయిందని అన్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు అవినీతి అక్రమాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని బిఆర్ఎస్ కాంగ్రెస్ మాయ మాటలకు ఉచిత హామీలకు నమ్మి ప్రజలు మోసపోయారని రెండు పార్టీలకు బుద్ధి చెప్పడానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ అధ్యక్షులు కర్లీ నిఖిల్. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్. వై డి గుప్తా.స్వామి గుప్తా.గానేటి రాఘవేంద్ర. కుసుర రవికుమార్. సీమ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నడుస్తున్న క్రషర్ మిషన్ ల మెగా ఇంజనీరింగ్ కంపెనీ నీ వెంటనే మూసి వెయ్యాలి

### - పిజిపిసిబి కార్యాలయంలో ఇంజనీరింగ్ సురేష్‌కు వినతిపత్రం ఇచ్చిన కాశపోగు రాజు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ లోని పలు మండలాల్లో కంకర మిషన్లను పెట్టి క్రషర్ ద్వారా కంకర ను వివిధ గ్రామాలలో విక్రయిస్తున్నటీవంటి మెగా ఇంజనీరింగ్ కంపెనీ పై పిర్యాదు చేసిన కాశపోగు రాజు త్వరలో హెచ్ ఆర్ సి లో పిర్యాదు చేయడమే కాక హైకోర్టులో కూడా ప్రైవేటు పిల్ వేస్తాము అని కంపెనీని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం, తనగల గ్రామం, కెటి దొడ్డి మండలం కుచినేర్ల గ్రామం, గట్టు మండలం రాయపూర్ గ్రామాలలో అక్రమంగా క్రషర్ లు పెట్టి ప్రభుత్వంకు చాలానాలు కట్టకుండా ఇప్పటికీ గ్రావేల్ కంకర దోచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ దందా నడుస్తున్న జోగులాంబ గద్వాల జిల్లా మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు అని 50 కోట్ల రూపాయల ఫెనాల్టీ కట్టకుండా పివోటి మాఫి అయ్యిందని ఇంకా కంకర గ్రావెల్ దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి వాటిని అరికట్టి మెగా ఇంజనీరింగ్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో చట్ట పరంగానే కాక ప్రజల సమక్షంలో సైతం సమస్య పరిష్కరించుకోడానికి సిద్ధంగా ఉన్నామని మాజి జడ్పిటిసి కాశ పోగురాజు అధికారులకు విన్నవిస్తూ హెచ్చరించారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ



**లింగాల మేజర్ న్యూస్:** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని దారారం గ్రామంలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో అధిక పోషకాలున్నాయని తెలిపారు. పుట్టిన గంటలోపు తల్లికి వచ్చే పాలను ముర్రుపాలంటారని, ముర్రు పాలు అమృతం వంటిదని బిడ్డకు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. తల్లిపాలను ఇవ్వడం వల్ల చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉండవన్నారు. రోగ నిరోధక శక్తి అధికంగా ఉండే తల్లిపాలకు మించిన దివ్య ఔషదం చిన్నారులకు లేదని తల్లిపాలతో బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అపోహలు వీడి తల్లి తనపాలను బిడ్డకు ఆరు నెలలపాటు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. నిరుపేద గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూప, తిరుపతమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తా...

**మోతి ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి...**

**సొంత ఖర్చులతో బోరు మోటర్ వేయించిన నరసింహ రెడ్డి...**

**బాలానగర్ మేజర్ న్యూస్ :** గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని మండల పరిధిలోని మోతి ఘనపూర్ గ్రామంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు తన సొంత ఖర్చులతో గ్రామంలో బోరు వేయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం ఈ మేరకు గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో బోరు వేయించగా పుష్కలంగా నీరు వచ్చినట్లు తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధి కోసం తనవంతు సహాయం చేసి గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించిన నరసింహారెడ్డికి పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.




**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసు రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ భాస్కర్ తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్ అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం చైర్మన్ రాజా వర్ధన్ రెడ్డి, దామోదర్ , సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ నారాయణ, రవీందర్ రెడ్డి, వడ్డె రాములు, నాగన్న యాదవ్, హనుమాన్ రావ్, మహదేవన్ గౌడ్, డైరెక్టర్ విజయ్, రమేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పాలమూరు మేజర్ న్యూస్:** పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, నీట్ లలో అత్యంత ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులకు 2024 - 25 విద్యా సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టిపోపా) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో 10 జి.పి.ఎ సాధించినవారు, ఇంటర్మీడియట్ లో 900 లకు పైగా మార్కులు సాధించినవారు తమ తమ ర్యాంకు కార్డులను వాట్సప్ నంబర్ 9032844017 కు ఈ నెల 8 వ తేదీలోపు పంపించాలని వారు కోరారు. ఈ నెల 9 న రాఖీపౌర్ణమి రోజున జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేయనున్నట్లు వారు తెలిపారు.

# నియోజకవర్గంలో 100 మొబైల్ ఉచిత సేవలు..

**- నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి. ప్రతి కుటుంబానికి ఉచితంగా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తాం..**

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. టి ఏ ఎస్ కే. సి ఓ ఓ. సుంకి రెడ్డి. రాఘవేందర్ రెడ్డి..**









**వెల్దండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో 100 మొబైల్ ఉచిత సేవలు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తాం. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. టాస్క్ సి ఓ ఓ. సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో. సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం. నియోజకవర్గం లో విద్య వైద్యం ఉపాధి రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని. మా సంకల్పం. ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా చూడాలని ప్రయత్నం చేస్తున్నానని. త్వరలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంపులను ప్రముఖ వన్ మేడి హబ్ అనే సంస్థ కలిసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తామని. సుంకి రెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందించడం. పెద్దపెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి వాటిని ఏ విధంగా అయితే నయం జరుగుతుందని ఆ సూచనలు ఇవ్వడం జరుగుతుందని. ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి చైతన్య పరిచేందుకు కృషి చేస్తామని. అదేవిధంగా. సుంకి రెడ్డి మొబైల్ హెల్త్ క్యాంపు ద్వారా ముఖ్యంగా. అదునాతున టెక్నాలజీతో రూపొందించిన వన్ మేడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150. పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారముల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం తో ముందుకు వెళుతున్నామని ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిల్రూబిన్. కిడ్నీలకు సంబంధించి. క్రియాటిన్. గుండెకు సంబంధించి. కొలెస్ట్రాల్ . క్యాల్షియం. షుగర్. మరికొన్ని టెస్టను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ క్యాంపు. మొదట. ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో. ఈనెల ఆరవ తేదీ. రోజున ప్రారంభించబోతున్నామని ఆయన అన్నారు. ఈ మెడికల్ మొబైల్ క్యాంపులో. ప్రతి ఒక్కరూ పాల్గొని. ఆరోగ్యవంతంగా జీవించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వన్ మేడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దకొత్తపల్లిలో ప్రజాస్వామ్య గళం దండు నరసింహ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో రాస్తా రోకో

**- స్తంభించిన ట్రాఫిక్, మల్లు రవి డౌన్ డౌన్ అంటూ నినాదాలు.**

**- ఎంపీ మల్లు రవి క్షమాపణలు చెప్పేవరకు నిరసనలు కొనసాగిస్తాం. బెట్టరి నాగరాజు**





**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో కొల్లాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో పెద్దకొత్తపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ పై ఎంపీ మల్లు రవి మాట్లాడిన మాటలపై నిరసనగా సోమవారం మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభింప చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంపీ మల్లు రవి తాను చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని, నరసింహకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మల్లు రవి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తులపై ఈ విధంగా మాట్లాడడం మల్లు రవికి తగదని హితవు పలికారు. మా ప్రాంతం కాకున్న మేము అహర్నిశలు కష్టపడి పని చేస్తే మల్లు రవి ఇలాంటి గిఫ్ట్ ఇస్తాడని ఊహించలేదని అసహనం వ్యక్తం చేశారు. మల్లు రవి గో బ్యాక్ అంటూ ప్లా కార్డ్స్ ప్రదర్శించారు. ఎంపీ క్షమాపణ చెప్పే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అశోక్ రెడ్డి, ధర్మేందర్,బధ్య నాయక్, శశికళ శివశంకర్, మాదాసి కురువ మండల ప్రెసిడెంట్ బెటర్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొల్లే ఈశ్వర్, గారు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బ్యాగరి మల్లేష్ , రామస్వామి, మత్స్యకార సంఘం అధ్యక్షుడు గడ్డి గోపుల ఎల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ కోలాటం మహేష్, రవి నాయక్, శ్రీరాములు, ఆరెపల్లి శ్రీను, శారద బీరయ్య, మాషన్న, సాయి, శివ వివిధ గ్రామాల నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : ఎంపీడీవో మోహన్లాల్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఉప్పునుంతల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మోహన్లాల్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉప్పునుంతల మండలం ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్నదని, పనులను మరింత త్వరితగతిన చేపట్టి మొదటి స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మొదటి విడతలో మండలంలో మొత్తం 474 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో 329 ఇళ్లకు మార్కింగ్ పూర్తయిందని ఎంపీడీవో తెలిపారు. ప్రస్తుతం 68 ఇళ్లు బేస్‌మెంట్ దశలో, 4 ఇళ్లు రూఫ్ లెవెల్‌లో, ఒక ఇల్లు స్లాబ్ దశలో పూర్తయినట్లు వెల్లడించారు. మొత్తంగా 73 ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరైనా, ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మోహన్లాల్ వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులైన లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పించి, ఇంటి నిర్మాణం ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ సౌకర్యం ద్వారా నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు.అధికారులు, స్థానిక నాయకులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని, ఈ దిశగా అందరూ కలిసి పనిచేయాలని ఎంపీడీవో మోహన్లాల్ పిలుపునిచ్చారు.

## గాంధీనగర్ చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇచ్చి ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర గాంధీనగర్ చేనేత కార్మికులకు ఇండ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సొసైటీలో కార్మికులకు సభ్యత్వం ఇవ్వాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సి డి ఈ ప్రకాష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా టీయు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ కాశీనాథ్ యాదగిరి లు మాట్లాడుతూ పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సం"రంలో ఏర్పడి అందులో దాదాపు 4265 మంది కార్మికులు ఉన్నరన్నారు గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మిక సొసైటీ తరఫున వంద మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చినారు, చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారు.కార్మికుల దగ్గర నెలకు 5 రూపాయల చొప్పున ఒక్కొక్కరి దగ్గర దాదాపు 2475/- లబ్ధిదారులు చెల్లించడం జరిగిందన్నారు నేటికి ప్రభుత్వం సొసైటీ ఇంటి యజమానులకు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు ప్రభుత్వం , సొసైటీ ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు చేనేత మీదఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారుపట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు చాలా సార్లు జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా మా గాంధీనగర్ వాసుల గోడును ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు చేనేత సొసైటీ పాలకవర్గం అర్థం చేసుకొని మా ఇండ్లస్థలాలు రిజిస్టర్ చేసి ఇవ్వాలని డిమాండు చేశారు కార్యక్రమంలో చేనేత కార్మికులకు లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు తెలపాలి : చింతల రామచంద్ర రెడ్డి




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలపై మండల ఇన్చార్జిలు, జిల్లా ముఖ్యనాయకులతో సోమవారం బిజెపి జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తలను దేశించి చింతల రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ,బి,ఆర్,ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమయ్యిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పంచాయతీ ఎన్నికలను లబ్ధి పొందాలని చూస్తుందన్నారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడిందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్రం ఇస్తున్న పథకాలను ప్రచారం చేయాలి అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ఏ రిజర్వేషన్ వచ్చిన పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. అన్ని స్థానాల్లో అభ్యర్థుల గెలుపుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు కొనసాగాలి అన్నారు. జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి డోకోరు పవన్ కుమార్ రెడ్డి , పద్మజా రెడ్డి,రాష్ట్ర నాయకులు పడాకుల బాలరాజు, పాండురంగారెడ్డి, రమేష్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారూరు,కూచూర్ గ్రామాల నుండి 25మంది బిఆర్ఎస్ కార్యకర్తలు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభావితమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారుకొండ భూపాల్ రెడ్డి,కూచూర్ సురేష్, కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీరప్ప ఉత్సవాలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరిగాయి పెద్దపోర్ల గ్రామం నుండి మల్లేపల్లి బీరప్ప దేవాలయం వరకు పల్లకి సేవ కార్యక్రమం జరిగింది మళ్లీ మల్లెపల్లి గ్రామం నుండి సోమవారం రాత్రి వరకు పెద్ద పోర్ల బీరప్ప దేవాలయం కు పల్లకి సేవ చేరుతుందన్నారు బీరప్ప ఉత్సవాలు మక్తల్ ఊట్కూర్ కృష్ణ మాగనూరు తదితర మండలాల నుండి వందలాది మదసి కురువ భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. బీరప్ప దేవాలయం దగ్గర సోమవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ మండల అధ్యక్షులు లింగప్ప, మక్తల్ తాలూకా మాదాసి కురువ గౌరవాధ్యక్షులు ఆశప్ప, మల్లేపల్లి గ్రామ బీరప్ప దేవాలయం పూజారి పెద్దపోర్ల బీరప్ప దేవాలయం పూజారి శివప్ప జూయరప్ప సాలె నర్సిం రామలింగప్ప బుడ్డప్ప బాల లింగప్ప బాల కృష్ణప్ప చిన్న వనప్పతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## బీమాతో కార్మికులకు ధీమా : బిజెపి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** భవన ,ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక కుటుంబాల్లో భరోసా నింపేందుకు (లేబర్ ఇన్సూరెన్స్) బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిందని, ఈ భీమా పథకం కార్మికులకు ధీమా ఇస్తోందని బిజెపి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు ఉదయానే పనికి వెళ్లి సాయంత్రమైనా ఇంకా ఇంటికి రాకపోతే ఆ కుటుంబానికి ఎంతో ఆందోళన ఎప్పుడు ఏమి జరుగుతుందోనన భయం వెంటాడుతుందని వాపోయారు. కార్మికులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఇతర కూలీలతో పాటు కార్మికులందరూ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని దేశ అభివృద్ధి మోదీ తోనే సాధ్యమని మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.

# పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - మున్సిపాలిటీలో 400 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పేదప్రజల సొంతి ంటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు. సోమవారం కల్వకు ర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు ఇవ్వాల్సిన డబల్ బెడ్ రూములు అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పట్లో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు, ఒక్క కల్వకుర్తి పట్టణానికి దాదాపు 400 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు, అందులో మొదటి విడతగా 209 ఇండ్లను, రెండో విడతలో 109 ఇండ్లకు ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు, స్థలం ఉన్న ప్రతి ఒక్కరు దాదాపు 90 శాతం మంది ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు, ప్రొసీడింగ్ లు తీసుకున్న ప్రతి లబ్ధిదారుడు మూడు నెలలలోపే ఇంటి నిర్మాణం చేపట్టాలని, నిర్మాణం చేపట్టని వారికి ప్రొసీడింగ్ లు రద్దు అవుతాయన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400 నుండి 600 చదరపు అడుగుల లోపే ఇంటి నిర్మాణం చేయాలన్నారు, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే 82 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లను అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బీద వాళ్ళ సంక్షేమం కోసమే ప్రభుత్వము ప్రతి రూపాయి ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, అధికారులు ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఒకప్పుడు ఆర్టీసీ నష్టాల్లో ఉండేదని ఇప్పుడు లాభాల బాటలో పరిగెడుతుందన్నారు, ఆర్టీసీకి దాదాపు 6000 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందన్నారు, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని మహిళల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారన్నారు, మహిళలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ప్రభుత్వము తోడ్పాటు అందిస్తుందన్నారు, మహిళలకు 60 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరయ్యాయన్నారు, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పక్క రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని అక్కడ అమలు చేస్తున్నారన్నారు, వీధి వ్యాపారులకు రెండు మూడు రోజుల్లోనే స్ట్రీట్ వెండర్ ను పారదర్శకంగా కేటాయింపు చేయాలని సూచించారు, ఎక్కడపడితే అక్కడ రోడ్డుపై వ్యాపారాలు చేసుకోకుండా ఒక క్రమ పద్ధతిలో చేసుకునేందుకు స్టేట్ వెండర్ (వ్యాపార సముదాయం) ఉపయోగపడుతుందన్నారు, కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి మరో 15 కోట్ల రూపాయల మంజూరుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పూర్తిస్థాయిలో గెలిపించాలని కల్వకుర్తి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, మల్లెపల్లి జగన్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఎజాస్, గోరేటి శ్రీను, రవీందర్, బాలు నాయక్, నేరేడు చిన్న, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్, చిత్తారి శ్రీను, జమ్మల శ్రీకాంత్, ఆరిఫ్, రేష్మ బేగం, షాహిని బేగం, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# పేదల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - అర్హులైన వారందరికీ నిరంతర ప్రక్రియ రేషన్ కార్డుల పంపిణీ - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు సోమవారము మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చింతకుంట మండలంకు చెందిన వివిధ గ్రామాల రేషన్ కార్డుల లబ్ధిదారులకు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన, చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చింతకుంట మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయలేదని, ఒక్క రేషన్ కార్డ్, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశామని అన్నారు.పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి అరవింద కుమార్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్ల మర్రి నరేందర్ రెడ్డి మండల తహసిల్దార్ కే ఎల్లన్న ఎండిఓ సుధాకర్ రెడ్డి ఎంఈఓ పాపిశెట్టి మురళీకృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు జి జి పౌలు రంజిత్ కుమార్ రెడ్డి వజీర్ బాబు గంజి బాలరాజ్ జైపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు ఫారుక్ లక్ష్మన్న మాజీ కోఆప్షన్ సభ్యులు మహిమూద్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి అనిల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రతాప్ శేఖర్ సురేష్ శ్యామ్ సన్ జయరాజ్ శ్రీనివాస్ గౌడ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.డాక్టర్ రమావత్ సంతోషి, డాక్టర్ భవాని ను డిఎంహెచ్వో జయచంద్ర మోహన్ ప్రతిరోజు వైద్యశాలకు వచ్చే ఓపిలను అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ టెస్టులు ఏ విధంగా నిర్వహిస్తున్నారు, డెలివరీస్ కి సంబంధించిన అన్ని రికార్డ్స్ హాస్పిటల్స్ సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు.అలాగే సురక్షిత ప్రసవ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు మందులు సరైన పౌష్టికాహారం యోగ మెడిటేషన్ చేయాలని సూచనలు ఇచ్చారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇళ్లలో కనీసం 5 మొక్కలు నాటాలన్నారు.ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పూల చెట్లతో పాటు నీడనిచ్చే చెట్లను పండ్ల చెట్లను నాటారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమావత్ సంతోషి, డాక్టర్ భవాని, ఎంపీహెచ్ఈఓ విజయ్ కుమార్, సూపర్వైజర్ నరసింహులు, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఏఎన్ఎం లు, శైలజ, గోవిందమ్మ, కవిత.స్టాఫ్ నర్స్ నాగజ్యోతి, రాజేశ్వరి, ఆశా వర్కర్లు శివమ్మ, పుష్ప, బాలమణి, అటెండర్ పాష, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
5 ఆగష్టు 2025

## కలెక్టర్ ను ఘనంగా సన్మానించిన జిల్లా అధికారులు




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ ద్వారా చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరు కీలక సూచికలలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ని శనివారం గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ద్వారా రాజ్ భవన్ లో అవార్డు పొందిన సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం. సీపీఎం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు.మండల కమిటీ సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలంపాడు రిజర్వాయర్ ను నిపుణుల కమిటీ వచ్చి పరిశీలన చేశారని, రిజర్వాయర్ మరమ్మతులకు సంబంధించి నిధులు అంచనా కూడా వేశారని అన్నారు, కానీ ఇప్పటివరకు రిజర్వాయర్ మరమ్మత్తులకు సంబంధించి పనులు ఎందుకు కార్యరూపంలో దాల్చలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు మేకల నరసింహులు, దేవదాసు, మోష,ప్రవీణ్, ఆంజనేయులు, తిమ్మప్ప, నరసింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రెవిన్యూ దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి

### వీసీలో రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేష్ కుమార్



**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** భూభారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సెక్రటరీ లోకేష్ కుమార్ అదరపు కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్లతో రెవెన్యూ సెక్రెటరీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు. ఆగస్టు 15న ఎల్.బి.స్టేడియం లో గ్రామ పరిపాలన అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని, అందుకు అవసరమైన ఖాళీలు, రోస్టర్ తదితర ప్రక్రియ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్య నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రెవెన్యూ సదస్సు సందర్భంగా 7648 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించడానికి ఇప్పటి వరకు 8837 నోటీసులు జారి చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 696 దరఖాస్తులను ఆమోదించి అప్డేట్ చేసినట్లు తెలిపారు . నిబంధనలు పాటిస్తూ మిగిలిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచుతామని తెలియజేశారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, పరిపాలన అధికారి భాను ప్రకాష్, డి. సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగస్తులు పదవి విరమణ తర్వాత సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఐజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ పొందిన పోతుల జగపతి రెడ్డి కి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఐజ అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు వారి ఆధ్వర్యంలో వీరితోపాటు టిఆర్ఎస్ నాగర్ దొడ్డి వెంకట రాములు, బిజెపి రామచంద్రారెడ్డి, తాహెర్, విజయభాస్కర్ రెడ్డి, కురువ పల్లయ్య, ఠాగూర్ కృష్ణ, రంగు మద్దిలేటి, నీలకంఠమయ్య, ఆనందరాజు, తెలుగు శీను, టిడిపి అంజిబాబు, తిమ్మప్ప, కొండపల్లి కృష్ణ, రాఘవేంద్ర రెడ్డి, వీణాచారి, జగదీష్, తెలుగు కృష్ణ, నాగన్న, రఘు, రాముడు, డాక్టర్ చెన్నయ్య, నాగర్ దొడ్డి కిరణ్, విశ్వనాథరెడ్డి మీడియా మిత్రుడు తిరుమల్ రెడ్డి, వి. రాజు, టిఆర్ఎస్వి ప్రవీణ్ లు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

### - ప్రజావాణికి 96 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 96 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.సి. ఈ ఓ వెంకట రెడ్డి,అర్ డి. ఓ నవీన్,గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం లక్ష్యాలు సాధించాలి. వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటే లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ వన మహోత్సవం వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లక్ష్యం 58 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 63 శాతం మొక్కలు నాటి రాష్ట్రంలో 12 వ స్థానంలో ఉందని తెలిపారు.వివిధ శాఖల వారీగా మొక్కల లక్ష్యం, సాధించిన ప్రగతి కలెక్టర్ సమీక్షించారు.ముఖ్యంగా మహబూబ్ నగర్,జడ్చర్ల,భూత్పూర్ మున్సిపాలిటీలలో మొక్కలు నాటే లక్ష్యం లో ఆశించిన ప్రగతి లేదని తెలిపారు.మున్సిపాలిటీలలో మొక్కలు నాటే లక్ష్యం వేగంగా పూర్తి చేయాలని,కావలసిన మొక్కలు ఇండెంట్ ఇస్తే డి.అర్.డి. ఓ నుండి సరఫరా చేస్తారని తెలిపారు. పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలల్లో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని,ఎం.పి.డి. ఓ లు,మండల ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. 40 వేల ఈత మొక్కలు ఉన్నాయని,ఎక్సైజ్ శాఖ ఈత మొక్కలు నాటించాలని అన్నారు. వెదురు,శ్రీ గంధం,నేరేడు, మామిడి మొక్కలు అటవీ శాఖ నర్సరీల్లో అందుబాటులో ఉన్నట్లు,వ్యవసాయ,ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖలు రైతుల నుండి ఇండెంట్ ఇస్తే సరఫరా చేయనున్నట్లు తెలిపారు.గత సంవత్సరం నాటిన మొక్కలు చనిపోయిన చోట కొత్త మొక్కలు నాటాలని,మొక్కలు నాటడం తో పాటు వాటిని వృక్షాలుగా పెరిగేలా బతికించాలని అన్నారు.నాటిన మొక్కలు %స్రటఎఅం% వెబ్ సైట్ లో అప్లోడ్ చేసి అప్డేట్ చేయాలని ఆయా శాఖలను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి ఎఫ్. ఓ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల గ్రామీణ బ్యాంకులో అకౌంట్ ట్రాన్స్ఫర్ గందరగోళం ఖాతాదారుడికి అన్యాయం




**ఉప్పునుంతల మేజర్న్యూస్ :** ఉప్పునుంతల మండలం, రాయిచేడు గ్రామానికి చెందిన నక్కెర కంటి రంజిత్ కుమార్కు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో జరిగిన ఓ ఘటన తీవ్ర ఆందోళన కలిగించింది. ఖాతాదారుడి అనుమతి లేకుండా బ్యాంక్ అధికారులు ఆయన ఖాతాను హైదరాబాద్కు ట్రాన్స్ఫర్ చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. రంజిత్ కుమార్ వివరాల ప్రకారం, తన బ్యాంక్ ఖాతాను హైదరాబాద్ హయత్నగర్ బ్రాంచ్ నుంచి ఉప్పునుంతల గ్రామీణ బ్యాంకుకు ట్రాన్స్ఫర్ చేసుకున్నారు. ఖాతాదారుడు శు క్రవారం రూ.30,000 వేల నగదు, రూ.1 లక్ష ఎస్బీఐకి ట్రాన్స్ఫర్ చేయగా, శనివారం రూ.1.50 లక్షలు ఉప్పునుంతల బ్రాంచ్ నుంచి విత్ డ్రా చేశారు. అయితే, సోమవారం బ్యాంకుకు వెళ్లిన రంజిత్కు బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్, ఆయన ఖాతా మళ్లీ హైదరాబాద్కు ట్రాన్స్ఫర్ అయినట్లు సమాచారం ఇచ్చారు. ఈ విషయంపై వివరణ కోరిన రంజిత్కు, క్యాషియర్ పొరపాటు వల్ల ఈ లావాదేవీలు జరిగాయని, దీనికి అకౌంటెంట్ బాధ్యత వహిస్తాడని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. అయినప్పటికీ, జరిగిన తప్పిదాన్ని సరిచేయడానికి లేదా బాధితుడికి న్యాయం చేయడానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదని రంజిత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన ముమ్మాటికీ బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సంఘటన బ్యాంక్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయనే ఆందోళనలను రేకెత్తిస్తోంది.

## స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణరెడ్డి సేవలు స్ఫూర్తివంతం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని స్వచ్ఛంద పదవీ విరమణ పొందుతున్న పి సత్యనారాయణ రెడ్డిని శాలువా,పులమాలలతో ఘనంగా సన్మానించారు ఆర్టీసీ లో దాదాపుగా 35 సంవత్సరాలు కండక్టర్ గా ,కంట్రోలర్ ,ట్రాఫిక్ అధికారిగా భాధ్యతలు పొంది స్వచ్ఛంధంగా విరమణ పొందుతున్న సందర్భంగా కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ లావణ్య మాట్లాడుతూ స్వచంధ పదవి విరమణ పొందుతున్న సత్య నారాయణ రెడ్డి ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి స్వచందంగా పదవీవిరమణ చేసిన మీ సేవలను మరువమని, రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు

## సీపీఎస్ రద్దు అయ్యేవరకు ఉద్యమం : పీఆర్టీయూ టీఎస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు అయ్యేవరకు తమ పోరాటం కొనసాగుతుందని పీఆర్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి అన్నారు.పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బాలుర, బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆయన ఈ విషయం తెలిపారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. సీపీఎస్ రద్దు ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, 317 జీవో వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని, ఈహెచ్ఎస్, పీఆర్సీ అమలు కోసం కూడా పోరాడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. బాబు, అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.కె. అశోక్, రాష్ట్ర అసోసియేట్లు కె. శ్రీనివాస్, పి. బాలరాజు, సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో బీజేపీ ప్రచారం: ఇంటింటికీ మోడీ పథకాలు, మెజార్టీ స్థానాలే లక్ష్యం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలో స్థానిక సంస్థల వచ్చే ఎన్నికల సందర్భంగా బీజేపీ నాగర్కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మాపూర్ వావిలాల రమేష్ ఆధ్వర్యంలో "ఇంటింటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారత్ నాలుగో ఆర్థిక శక్తిగా ఎదిగిందని, పేదలకు ఉచిత బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు 2000, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాలు, డ్రిప్ ఇరిగేషన్, సబ్సిడీ ఎరువులు వంటి సౌకర్యాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో ఈ సాధనలను ఇంటింటికీ వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మొగిలి చంద్రు, ఉపాధ్యక్షుడు మదనాగుల శివశంకర్, యువమోర్చా నాయకులు రాజు ముదిరాజ్, కిసాన్ మోర్చా నాయకులు దుడ్డు సాయిబాబు యాదవ్, జగన్, మద్దె శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, భాస్కర్, శంకర్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం. అంగన్వాడి టీచర్ అలివేలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోషకాలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడి టీచర్ అలివేలు తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పోషకాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కారమని తల్లిపాలు పిల్లలకు తప్పనిసరిగా పట్టించాలన్నారు, గర్భిణీ స్త్రీలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, తదితరులు ఉన్నారు.

## అండగా నిలిచిన స్కూల్ మిత్రులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల మండల కేంద్రానికి చెందిన గన్నోజు శివాచారి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో 2005–06 పదవ తరగతి గోచదివిన మిత్రులు కలిసి అండగా నిలిచారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మిత్రుని ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సోమవారం 50 వేల రూపాయలు అందించి స్నేహితుని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాషమోని రమేష్, భోగరాజు రాముడు, ఎండి. షబీర్, నరేష్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి ఎంపీడీవో శ్రవణ్ కుమార్



**కోడేరు, మేజర్ న్యూస్:** ప్రతి పెన్షన్ దారుడు ఫేస్ రికగ్నిషన్ ఆధారంగా పెన్షన్ తీసుకోవాలని ఎంపీడీవో శ్రవణ్ కుమార్ సోమవారం జనుంపల్లి గ్రామపంచాయతీలోని పెన్షన్ దారులకు అవగాహన కల్పించారు. ఫేస్ రికగ్నిషన్ ద్వారా పెన్షన్ దారులు క్రమం తప్పకుండా ప్రతినెల ఎలాంటి అవకతవకలు లేకుండా పెన్షన్ పొందవచ్చు అన్నారు. ఇట్టి విషయాన్ని ప్రతి కార్యదర్శి పెన్షన్ దారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ మల్లేష్ ఉన్నారు.

## అజ్జకొల్లు రామాలయం గుడి లో వెండి కిరీటాలు చోరీ





**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో రామాలయం గుడి లో శనివారము రాత్రి 1,50,000 విలువగల సీతరాములు, లక్ష్మణుడు, ఆంజినేయ, వెండి కిరీటాలను దుండగులు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న రామాలయం గుడి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి గ్రామస్తులు అందరికీ, మదనాపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ప్రజా వాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యా దులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించా లని అదనపు కలెక్టర్ రెవి న్యూ ఎస్. శ్రీను అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమ స్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీనుకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమ స్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. ఫిర్యా దులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఎ. ఓ. జయసు ధ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి : బిజెపి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (కోస్గి) :** కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగులపల్లి ప్రతాప్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల ఇంఛార్జి పగుడాకుల శ్రీనివాసులు అన్నారు.సోమవారం కోస్గి మున్సిపాలిటీ లోనీ 145 బూత్ లో గడపగడపకు బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పతకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 ఏళ్ల ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను6 గడప గడపకు విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపు నిచ్చారు.అలాగే 6 గ్యారెంటీలు 66 అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఏళ్ళు కావస్తున్నా హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందనీ విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము మండల అధ్యక్షుడు ప్రశాంత్ గారు దుద్యాల మండల అధ్యక్షులు నారాయణ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ సి బి వెంకటేష్ సతీష్ రాములు సంపల్లి శ్రీనివాస్ నారాయణ వెంకట్ రెడ్డి లక్ష్మణ్ బద్రి శ్రీకాంత్ గౌడ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి బి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు.ఇంతవరకు ఆసరా పింఛన్లు 4 వేలకు పెంచలేదని,ప్రతి గృహిణికి 2వేల 5వందలు,వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందనీ విమర్శించారు.అరకొర ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అవికూడా అధికార పార్టీకి చెందిన వాటికే ఇస్తున్నారని ఆరోపించారు.ఈ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

## జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని గడ్డమీద అప్పక్పల్లి కి తరలించడంతో ప్రజలకు పేషంట్లకు అక్కడ ఇబ్బంది పడుతున్నారని అక్కడ పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని. రోగులకు అందుబాటులో అంబులెన్స్ సౌకర్యాలు బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ఆదిత్య ను పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి సిద్ధు.పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్ కోశాధికారి మహేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ కోరారు సోమవారం ఒక కేసు కు సంబంధించి డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ ఆదిత్య తో వారు మాట్లాడుతూ పూర్తి వివరాలు తెలుసుకొని ఆస్పత్రి లో ప్రజలకు రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం కల్పించాలి అని అలాగే పేషంట్లకు అంబులెన్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. తాగు నీటి సౌకర్యం అలాగే వచ్చేది వర్షాకాలం కాబట్టి ముందు జాగ్రత్తగా ప్రజలకు ఇబ్బంది పడకుండా షెడ్లు ఏర్పాటు చేయాలి అని అన్నారు. అలాగే ఓపి ఒకటే ఉండ దంతో ఉదయం నుంచి ప్రజలు క్యూలో నిలబడి ఎక్కువమంది ఇబ్బంది పడుతున్నారని మరో ఓపి క్యాబిన్ ఓపెన్ చేయాలని సూచించారు.

## వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బాధ్యతలు చేపట్టిన ఎన్. కీమ్యా నాయక్...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అదనపు కలెక్టర్ రెవెన్యూ విధులు నిర్వహిస్తున్న జి. వెంకటేశ్వర్లు ఫ్యూచర్ సిటీ కి బదిలీ అయినందున వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఎన్.కీమ్యా నాయక్ సోమవారం వనపర్తి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ కు పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు పరిశీలన




**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో త్వరలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు కోసం బ్యాంక్ అధికారులు సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఎల్ఎం శివకుమార్ ఆర్ సి టి అనిల్ కుమార్ లుబ్యాంకు ఏర్పాటు చేసే భవనాన్ని పరిశీలించారు దాదాపు దసరా పండుగ లోపు గ్రామంలో బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అచ్చుతరామారావు శ్రావణ్ కుమార్ చంద్రయ్య జగపతిరావు కృష్ణయ్య రాజన్న తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



చి న్న చి ం త క ం ం ట మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సోమవారం దమగ్నాపూర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి దామోదర్ భాస్కరాచారి మాసన్న రంజిత్ రెడ్డి,జెట్టెం శ్రీను, జట్టెం మహేష్ పాల్గొన్నారు.

## తక్షణ న్యాయం కోసమే గ్రీవెన్స్ డే : ఎస్ పి.డి.జానకి

**పాలమూరు మేజర్‌న్యూస్:** బాధితులకు తక్షణ న్యాయం చేసేందుకు గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని ఎస్ పి డి జానకి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా నలుమూలల నుండి 12 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా సంప్రదించి, బాధితులకు వేగవంతమైన, న్యాయబద్ధ పరిష్కారాలను సూచించారు. ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు పోలీసు యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

## ఎంపి నీ కలిసిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట బీజేపీ సీనియర్ నాయకులు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ సోమవారం పాలమూరు ఎంపి డికె అరుణమ్మని కలిసి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంటోనీ పల్లి గ్రామానికి చెందిన. కంతం అంజమ్మ పేరిట మంజూరైన .21500. సీఎం సహాయనిది చెక్కును. ఆ గ్రామ మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణ. లబ్ధిదారు రాలుకి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి చెక్కు అందజేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సురేందర్. పంచాయతీ కార్యదర్శి. ఫయాజ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సీఎంను కలిసిన బాలాజీ సింగ్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, తన కుమారుడు ఠాకూర్ ప్రణవ్ గోపాల్ సింగ్ సీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. అమెరికాలోని నార్త్ కరోలినా స్టేట్ లోని డ్యూక్ యూనివర్సిటీ లో పై చదువుల కోసం తన కుమారుడు వెళ్తున్నాడని బాలాజీ సింగ్ సీఎంకు వివరించారు, ఏరోస్పేస్ ఫీల్డ్ లో తెలంగాణకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని సీఎం ఆకాంక్షించారు, మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నారు.

## ప్రజావాణికి స్పందన కరువు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి స్పందన కరువైంది.ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించడానికి, జిల్లా కలెక్టర్ ప్రతి మండలంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాగా సోమవారం ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడం గమనార్హం.కాగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## విద్యార్థులు ప్రతిభా పోటీల్లో పాల్గొని విజయం సాధించాలి : జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థులు ప్రతిభ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కలుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశభక్తిని చాటుదాం అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు.ప్రతిభ పోటీల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ లో ఆవిష్కరించి మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఆసక్తికరమైన ప్రతిభ పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,విద్యార్థులు ప్రతిభా పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈనెల 6, 7 తేదీలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం,పాటలు, వ్యాసరచన, ఉపన్యాసం,5,8 తేదీలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపన్యాస,పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్య మండలి నిర్వాహకులు తెలిపారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆశన్న, జిల్లా నాయకులు తిమ్మప్ప, నరసింహ, అభిరామ్, ప్రవీణ్, ఎలీషా, రాజేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్య అందించాలి : కలెక్టర్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** విద్యార్థినీలకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివరాలు, పాఠశాల వివరాలు, స్టాఫ్ వివరాలు, మధ్యాహ్న భోజనం వివరాలను తదితర రిజిస్టర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకోని రావాలని ఎస్. ఓ. గంగమ్మ ను ఆదేశించారు. విద్యార్థి నిలు 85% మాత్రమే ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదయినందుకు ప్రత్యేక అధికారికి తగు సూచనలు ఇచ్చారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి 100 శాతం నమోదు చేసుకుంటూ విద్యా ర్థులను కూడా 100 శాతం నమోదు చేయాలని సూచన లు ఇచ్చారు.అనంతరం దన్వాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి స్టాఫ్ వివరాలు ప్రతిరోజు ఓపి ఎంత వస్తుందో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అడగగా ఐదు ఉన్నాయని ఆసుపత్రి వైద్యులు తెలి పారు. పీహెచ్ నర్సుకి మెమో జారీ చేయాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఏఎంసి , పీఎంఎస్ఎంఎ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయిదు క్యాం పులను నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం వ్యాక్సిన్ రూమ్ లేబర్ రూమ్, హెూమియో డిస్పెన్సరీ తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. ఓ. గోవింద్ రాజ్, మండల్ ఎడ్యు కేషన్ అధికారి, తాసి ల్దార్ సింధుజ ఎంపీడీవో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుకు తల్లిపాలే అమృతం లాంటివి

- ప్రతి బాలింత శిశువుకు తల్లిపాలే తప్పనిసరిగా ఇవ్వాలి
- బాలింతలకు 50 నవజాత శిశు కిట్ల పంపిణీ
- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి న్యాయమూర్తి నసీం సుల్తానా






**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** తల్లిపాలు పుట్టిన శిశువుకు అమృతం లాంటిదని ప్రతి బాలింత తప్పనిసరిగా శిశువులకు తల్లిపాలు ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ నసీం సుల్తానా సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ టి ఉషారాణి మాట్లాడుతూ మాతృత్వం మహిళలకు ఒక వరమని మాతృత్వం ఆస్వాదించుటలో శిశువుకు తల్లికి గల సంబంధమే ఎంతో గొప్పదని,పుట్టిన గంటలోపు తప్పనిసరిగా జన్మించిన ప్రతి శిశువుకు తల్లిపాలు పట్టించాలని ఆ సమయంలో పాలు గోధుమ రంగులో ఉంటాయని వాటినే మురుపాలం టారని, ముర్రుపాలు ప్రతి శిశువుకు ఇవ్వడంతో రోగనిరోధశక్తి జ్ఞాపకశక్తి ఆరోగ్య స్థితి మెరుగు పడటానికి ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు.తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివనీ బిడ్డను రోగాలబారి నుంచి రక్షించే దివ్యమైన ఔషధం అని అన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు పట్టడంతో శిశువులో రోగనిరోధక శక్తి పెర గడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు.పోత పాలకంటే తల్లిపాలు తాగే పిల్లలు బలంగా మంచి ఐ.క్యూ, తెలివితే టలతో ఉంటారనీ అన్నారు.శిశు మరణాలు నివారించొచ్చనీ, ఎక్కువ మంది చంటి పిల్లల్లో ఇన్ఫెక్షన్ రావడం, పుట్ట గానే కామెర్లు, శ్వాసకోశవ్యాధులతో మరణాలు సంభవించడాన్ని నిరోధించవచ్చునని అన్నారు. అలాంటి మరణాలను నివా రించేందుకు పుట్టిన అరగంటలోపు తల్లిపాలు తాగించడం ద్వారా నెలలోపు శిశువుల్లో సంభవించే మరణాలను పూర్తి స్థాయిలో తగ్గించవచ్చని అన్నారు. గైనిక్ హెచ్ఓడి ప్రొఫెసర్‌డాక్టర్ నీలిమ మాట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వడం తల్లికీ ప్రయోజనమే అన్నారు. బిడ్డకు పాలిచ్చే తల్లులకు అండాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ వంటివి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని అన్నారు. రక్తహీనత,ఎముకల బలహీనత వంటి జబ్బులు దరిచేరవని, బిడ్డకు పాలు ఇవ్వడంతో ప్రసవం అనంతరం అయ్యే రక్తస్రావాన్ని అదుపు చేస్తాయని అన్నారు. తల్లిపాల నుంచి వ్యాధినిరోధకశక్తిని కూడా పెంపొందిస్తాయనీ అన్నారు. తల్లిపాలు తాగిన శిశువుల్లో యాంటీబాడీస్ వృద్ధి చెందడమే కాకుండా ఇన్ఫెక్షన్లు నిమోనియా, డయే రియా వంటి వ్యాధులు సోకకుండా పూర్తిగా నివారించవచనీ అన్నారు. శిశువుకు ఆరోగ్య సమస్యలు రావడానికి ప్రధాన శత్రువు చలి. అందువల్ల తల్లి తన బిడ్డను ఒడిలో ఉంచుకొని పాలివ్వడంతో సరిపడా వేడిఅందుతుందనీ, పాలుతాగించడంతో వ్యాధ రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించొచ్చనీ తెలిపారు. గైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ ఓడి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో బాలింతలకు నవజాత శిశువులకు ఉపయోగపడే కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, స్త్రీ వైద్యాన్నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ కోటేశ్వర్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ కవిత, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయకస్వామి గుట్టపై అభివృద్ధికి పెద్ద పీట వేశాం

- రంగనాయక స్వామికి ప్రత్యేక పూజలు
- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల అర్బన్ మేజర్‌న్యూస్:** బాదేపల్లి పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయాన్ని తమ హయంలో అభివృద్ధి చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా గుట్ట పై వెలసిన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన రంగనాయకుల స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం గతంలో ధ్వంసం అయిన కోనేరును పరిశీలించారు. తమ హయంలో గుట్టకు రోడ్డు వేయడంతో పాటు, కొండ పై స్వామి వారి నామాలను ప్రతిష్టించడం జరిగిందన్నారు. అనంతరం ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా సంఘం అధ్యక్షురాలుగా ఎన్నికైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దోరెపల్లి లక్ష్మిని ఘనంగా సన్మానించారు. మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైన లక్ష్మీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి ,ఉమాశంకర్ గౌడ్, లత,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పిట్టల మురళి , నరసింహ, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు





## హన్వాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్పీ డి. జానకి హన్వాడ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఫిర్యాదు రిజిస్టర్‌లు, కేసుల దర్యాప్తు,రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, ఆయుధాల భద్రత, మేనువల్ మరియు డిజిటల్ రికార్డుల పరిశుభ్రత అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ బాధ్యతల నిర్వహణ, డ్యూటీ నిబద్ధత, పౌరులతో శుభ్రతా సంభాషణ, మహిళా భద్రత, రాత్రి గస్తీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విధులు, మానవత్వ పరమైన వైఖరితో మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్లపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రజల సమస్యలపై స్పందన త్వరగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757